TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 51 | శనివారం, 05 అక్టోబర్, 2024 | పేజీలు 05 | వెల రూ: 04/-



ముఖ్యమంత్రి సహాయ నిధి కి 1,01,75,000 (ఒక కోటి ఒక లక్షా డెబ్బై ఐదు వేలు) చెక్ ను సీఎం రేవంత్ రెడ్డి కి అందజేసిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ ప్రతినిధులు వి.సురేందర్, ఎస్.ఎన్ రెడ్డి

# నాలుగు మేయర్లుగా జీహెచ్ ఎంసీ

- ఎన్నికల పరిశీలనలో అంశం
- హైదరాబాద్ దశ, దిశా మారుస్తాం
- మూసీ ప్రక్షాళనకు అంతా సహకరించాలి
- అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ ను నాలుగు మేయర్లుగా విభజించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని రాష్ట్ర ఆర్?అండ్?బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం మహానగర జనాభా కోటిన్నర దాటిన నేపథ్యంలో విభజన ప్రక్రియ చేపట్టిన తర్వాతే ఎన్నికలకు వెళ్లే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో నగరంలోని హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ మహానగర రూపు రేఖలు మారిపోతాయన్న మంత్రి రూ. 30వేల కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సాయం అందిస్తోందని తెలిపారు. మరో రెండు నెలల్లో రీజినల్ రింగు రోడ్డుకు టెండర్లు పిలుస్తామన్నారు. మూసీ సుందరీకరణకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసిందనీ దాంతో రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ జిల్లావాసులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. మూసీ కంటే విషపూరితమైన సబర్మతిని ప్రక్షాళన చేసి మంచినీరు ప్రవహించే విధంగా మార్చారన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తమని జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రాజకీయాలు తగదని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. స్థిరమైన మౌలిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని.. గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ.. సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్ కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం భవిష్యత్తు సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నదని కోమటిరెడ్డి వివరించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ దశా-దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్న మంత్రి..అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్.యూ.బీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్ తో కూడుకున్నదని చెప్పిన మంత్రి.. అందుకోసం ఎస్టీపీఎస్? నిర్మించి మెరుగైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40% జనాభా నివసిస్తుందనీ ఇది 2028నాటికి 50% దాటే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా హైదరాబాద్ లో పట్టణ విస్తరణ, మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతంలో అపరిమితమైన ఫ్లోర్ స్పేస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్న మంత్రి అందుకనుగూణంగా అగ్ని మాపక వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనవంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి తో మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషియంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే, ముసి రివర్ఫ్రంట్ అభివృద్ధి, కొత్త విమానాశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్స్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, జీహెచ్?ఎంసీ పునర్వ్యవస్థీకరణ, సికింద్రాబాద్ మరియు ఇతర నగరాల్లో ఎలివేటెడ్ కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్, హైకోర్ట్ భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మరియు ఉస్మానియా నూతన భవన నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అంతేకాదు, హైకోర్టు భవనంలో పీపీపీ మోడల్ లో పార్కింగ్ నిర్మించే అంశంపై ఆలోచన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ లో రూ. 10వేలకోట్లు కేటాయించడంతో పాటు ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ (ఛీఫ్ పొలిటికల్, ఎకానమిక్ సెక్షన్), హైదరాబాద్ ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్పోర్ట్స్ రివ్యూ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ...

హైదరాబాద్ : గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ .

.యంగ్ ఇండియా అకాడమీ ఏర్పాటు...హైదరాబాద్ లో ఉన్న అన్ని ప్రధాన స్టేడియాలను ఒకే హబ్ గా తీర్చిదిద్దాలి...స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహా లో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేయాలి...క్రీడల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలపైన అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలి...2036 ఒలింపిక్స్ నుంచి దృష్టి లో ఉంచుకుని పాలసీ సిద్ధం చేయాలి...



ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష. హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ( క్రీడా )సలహాదారు జితేందర్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ (సాట్స్) చైర్మన్ శివసేనారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్.

# తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై విచారణ

- స్వతంత్ర సిట్‌కు సుప్రీం ఆదేశం
- సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఉత్తర్వు



న్యూఢిల్లీ : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీం కోర్టు విచారణలో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ వివాదంలో సిబిఐ డైరెక్టర్‌య పర్యవేక్షణలో స్వతంత్ర సిట్‌తో విచారణ జరిపించాలని సర్వోన్నత న్యాయస్థానం అదేశించింది. న్యాయమూర్తులు బిఆర్ గవాయి, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉదయం విచారణ చేపట్టి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. అదే సమయంలో 'రాజకీయ కురుక్షేత్రం'గా కోర్టును వినియోగించుకోవడానికి తాము అనుమతించబోమని బెంచ్ స్పష్టం చేసింది. తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు వాడారన్న ఆరోపణ రాజకీయపరంగా సున్నితమైన వివాదంగా పరిణమించగా దర్యాప్తు జరిపించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న ఏర్పాటు చేసిన సిట్ స్థానంలో సుప్రీం కోర్టు నియమిత సిట్ బాధ్యత తీసుకోనుండడంతో ఈ పరిణామం ప్రాముఖ్యం సంతరించుకున్నది. స్వతంత్ర సిట్‌లో సిబిఐ నుంచి ఇద్దరు అధికారులు, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ నుంచి ఇద్దరు అధికారులు, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉంటారని బెంచ్ తెలియజేసింది. 'రాజకీయ రణరంగంగా కోర్టును వాడుకోవడాన్ని మేము అనుమతించబోమని స్పష్టం చేస్తున్నాం. అయితే, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల మనోభావాల దృష్ట్యా రాష్ట్ర పోలీస్, సిబిఐ, ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రతినిధితో కూడిన స్వతంత్ర సిట్‌తో దర్యాప్తు నిర్వహించాలని అదేశిస్తున్నాం' అని బెంచ్ తెలిపింది. సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు నిర్వహించడం సముచితమని బెంచ్ ఆదేశించింది. సిట్ దర్యాప్తు కొనసాగాలా లేక కేంద్ర దర్యాప్తు సంస్థలకు విచారణ అప్పగించాలా అన్న విషయమై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరిన విషయం విదితమే.

దీనితో సిట్ విచారణపై తమకు ఎటువంటి సందేహాలూ లేవని సొలిసిటర్ జనరల్ చెప్పారు. అయితే, సిట్‌పై పర్యవేక్షణ ఉంటే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక స్వతంత్ర దర్యాప్తు జరిగితే మంచిదేనని జస్టిస్ గవాయి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పూర్వపు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు ఉపయోగించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెలారంభంలో ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయుడు 'హీనమైన ఆరోపణలు చేస్తున్నారని, అధికార తెలుగు దేశం పార్టీ (టిడిపి) తమ వాదన సమర్థనకు ఒక లేబొరేటరీ నివేదికను ప్రచారంలోకి తీసుకువచ్చిందని వైసిపి నిందించింది.

బిజెపి నేత డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి, వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు విచారణ జరిపి ఈ ఉత్తర్వు జారీ చేసింది. పిటిషన్లలోని ఆరోపణలు, ప్రత్యారోపణలను గాని, రాష్ట్ర ప్రభుత్వంతో సహా ప్రతివాదుల వైఖరిని తాము పరిశీలించలేదని బెంచ్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్‌లోని అధికారుల నిష్పాక్షికతను ప్రశ్నించడంగా తమ ఉత్తర్వును పరిగణించరాదని కూడా బెంచ్ స్పష్టం చేసింది. భగవంతునిపై విశ్వాసం ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే స్వతంత్ర సంస్థకు దర్యాప్తు బాధ్యత అప్పగిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వు జారీ చేస్తున్నదని బెంచ్ తెలియజేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ స్థానంలో స్వతంత్ర సిట్ దర్యాప్తు చేస్తుంది' అని బెంచ్ తెలిపింది. సిబిఐ అధికారులు ఇద్దరిని సిబిఐ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అధికారులు ఇద్దరిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుందని బెంచ్ తెలియజేసింది. స్వతంత్ర సిట్‌లో భాగం కాగల ఎఫ్ఎస్ఎస్ఎఐ సీనియర అధికారిని ఆ సంస్థ చైర్‌పర్సన్ నామినేట్ చేయగలరని బెంచ్ తెలిపింది. దేవుళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సెప్టెంబర్ 30న విచారణ సమయంలో బెంచ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. పూర్వపు జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు వాడారన్న చంద్రబాబు బహిరంగ ప్రకటనను కూడా బెంచ్ ఆ రోజు ప్రశ్నించింది. లేబొరేటరీ పరీక్ష నివేదిక 'ఏమాత్రం స్పష్టంగా లేదు' అని, 'తిరస్కృత నెయ్యి'ని పరీక్షించినట్లు ప్రాథమికంగా సూచించిందని బెంచ్ వ్యాఖ్యానించింది.

## సికిందరాబాద్ గోవా ల మధ్య

# ఈనెల 6 నుంచి బై వీక్లీ ట్రైన్

హైదరాబాద్ అక్టోబర్ 4 : పర్యాటక ప్రాంతం గోవా వెళ్లాలనుకునే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. సికింద్రాబాద్ నుంచి గోవాకు వెళ్లేందుకు కొత్తగా రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపింది. కొత్తగా సికింద్రాబాద్ వాస్కోడిగామా సికింద్రాబాద్ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ని ప్రవేశపెట్టేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపిందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ నెల 6న రైలును ప్రారంభించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ వాస్కోడగామా (07039) వన్ వే స్పెషల్ రైలును ఈ నెల 6న ఉదయం 11.45 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ నెల 9 నుంచి రెగ్యులర్ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది.సికింద్రాబాద్ %- వాస్కోడిగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాలు అందుబాటులో ఉంటుందని.. వాస్కోడిగామా సికింద్రాబాద్ (17040) రైలు గురు, శనివారాల్లో అందుబాటులో ఉంటుందని చెప్పింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఉదయం 10. 25 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 5.45 గంటలకు వాస్కోడిగామాకు చేరుకుంటుందని పేర్కొంది. రైలు కాచిగూడ, షాదర్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హొస్‌పేట్, కొప్పల్, గదగ్, హుబ్బళి, దర్వాడ్, లోండా, మడగాన్ స్టేషన్‌లలో ఈ రైలు ఆగుతుందని వివరించింది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయని చెప్పింది. ఏటా దాదాపు 80 లక్షల మంది స్వదేశీ పర్యాటకులు గోవాను సందర్శిస్తుండగా ఇందులో 20 శాతం మంది తెలుగు రాష్ట్రాలవారే కావడం గమనార్హం. నేరుగా గోవాకు రైలులో వెళ్లే సదుపాయం లేక సొంత వాహనాలు, ప్రత్యామ్నయ మార్గాల్లో అక్కడికి చేరకుంటున్నారు. ప్రస్తుతం వారానికి ఒక రైలు 10 బోగీలతో సికిందరాబాద్ నుంచి బయలు దేరి గుంతకల్ చేరుకుని అక్కడ తిరిపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 బోగీలతో కలిపి గోవాకు ప్రయాణం సాగించేది. ఇది కూడా కాచిగూడయ లహంక మధ్య వారానికి నాలుగు రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్లే 4 కోచ్‌లను కలిపేవారు. ఈ 4 కోచ్‌లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. బై వీక్లీ ట్రైన్‌తో ఆ కష్టాలకు చెక్ పడనుంది.



# విలన్ పాత్రల నటుడు మోహన్ రాజ్ ఇక లేరు



హైదరాబాద్ అక్టోబర్ 4 : తెలుగులో, పలు ఇతర దక్షిణాది భాషల్లో విలన్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు మోహన్ రాజ్ కన్నుమూశారు. మోహన్ రాజ్ తిరువనంతపురంలోని తన నివాసంలో గురువారం నాడు తుదిశ్వాస విడిచారు. కొన్నేళ్ల కిందట ఓ తెలుగు చిత్రంలో యాక్షన్ సన్నివేశంలో నటిస్తుండగా కాలికి గాయమైంది. ఆ గాయం ఆయన కెరీర్‌ను దెబ్బతీసింది. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోలేక పోయారు. ఆరడుగుల ఎత్తుతో బలంగా కనిపించే మోహన్ రాజ్ విలనిజం పండించడంలో తనకంటూ ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్నారు. మోహన్ రాజ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, సినిమా అవకాశాల కోసం ప్రయత్నించారు. 1989లో వచ్చిన 'కిరీడమ్' చిత్రంతో ఆయన ఇక వెనుదిరిగి చూసుకోవాల్సిన పనిలేకుండా పోయింది. మలయాళ స్టార్ మోహన్ లాల్ హీరోగా నటించిన ఈ చిత్రం మలయాళ సినీ చరిత్రలోనే గొప్ప హిట్ చిత్రంగా నిలిచిపోయింది. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్ తో మోహన్ రాజ్ కు పెద్ద సంఖ్యలో అవకాశాలు వచ్చాయి. ఆయన తన కెరీర్ లో 300కి పైగా సినిమాల్లో నటించారు. తెలుగులోనూ ఆయన అనేక చిత్రాల్లో నటించారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన విజయకుమార్

నారాయణ పేట ( మన వెలుగు ) అక్టోబర్ 04 : నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు,ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు,నారాయణ పేట పట్టణంలోని శీల పంక్షన్ హల్ లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గ్రంథాలయ స్వంస్థ చైర్మన్ రియాజ్,రాష్ట్ర పోలీస్ హెూసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పర్ణికరెడ్డి, వాకిటి శ్రీహరి, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 04 : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం లో ఈ సందర్భంగా నవ్వుల పోటీలు నిర్వహించారు. పలువురు సీనియర్ సిటిజెన్లు తమ జోక్స్,హాస్య ప్రదర్శనలు చేస్తూ కడుపుబ్బ నవ్వించారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి దిండిగాల విఠల్,,రెండో బహుమతి దుబ్బేశ్,మూడో బహుమతి విజయలక్ష్మి,కన్సోలేషన్ బహుమతి ఎం.డి.యాకూబ్ హుస్సేన్ లకు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,హరి ఆశోక్ కుమార్ లు కిరీటధారణ చేసి పురుషులకు నవ్వుల రారాజు,మహిళలకు నవ్వుల మహారాణి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్,సత్యనారాయణ,దేవేందర్ రావు,పబ్బా శివానందం,బి.రాజేశ్వర్,నారాయణ,హరి ప్రసాద్ యాదవ్,భాస్కర్ రావు, కస్తూరి శ్రీ మంజరి,గంగం జలజ,విజయలక్ష్మి,సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల పోలీసులకు అభినందనలు తెలిపిన ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తప్పుడు డాక్యు మెంట్లు సృష్టించి వాళ్ళ భూములను లాక్కునే వాళ్ళను గుర్తించి వారిని అరెస్టు చెయ్యడం అభినందనీయమని వారు పత్రికప్రకటానలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో కబ్జారాయులు అనేక ప్రభుత్వ భూములను కబ్జాచేసి ప్రజలకు తప్పుడు పత్రాలను చూపి లక్షలకు అమ్మి మోసం చేసారని, నేడు ఆ ప్రాంతాలో నివసిస్తున్న ప్రజలు ఎప్పుడు హైడ్రా వచ్చి కూలుస్తోందొనని భయంతో బతుకుతున్నారని అన్నారు. ఆ సృష్టించిన పత్రాలు భూములు అమ్ముకోవడానికే కాకుండా ఆ పేపర్లతో ఎలక్ట్రిక్ మీటర్లు,టాక్స్ లు, మంచి నీటి కనెక్షన్,డోర్ నంబర్ లు ఇలాగ అన్నింటికి ఉపయోగిం చారని,కావున ఆ కబ్జాదారులను అరెస్టు చెయ్యడమే కాకుండా వాళ్ళ వల్ల మోసపోయిన వారిని గుర్తిం చి,కబ్జాదారులు మోసంతో పెంచుకున్న ఆస్తులను జప్తు చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేసారు. వాటి వెనుకాల ఉన్న అధికారులను అరెస్టు చెయ్యాలన్నారు. నేటికీ భూకబ్జాదారులు వాళ్లు కబ్జా చేసి కాలనీలుగా ఏర్పరిచి అందులో మధ్యలో ఖాళీగా ఉన్న స్థలాలలో గదులను నిర్మిస్తున్నారని,గతంలో సిపిఐ గా పోరాటం చేసి,విజ్ఞప్తుల పై ఇంకా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించట్లేదని,ఉద్యమాన్ని మరొకసారి నిర్మిస్తామని అన్నారు. అనేక ప్రాంతాలో నిర్మించిన బస్తిలో ఇలాగే అక్రమ పత్రాలను సృష్టించి ఉండవచ్చని కావున వాటి పై కూడా సమగ్ర దర్యాప్తు చెయ్యాలని పత్రిక ప్రకటన ద్వారా పోలీస్ అధికారులను కోరారు. గతంలో చింతల్ చెరువు లో హైడ్రా అక్రమ నిర్మాణాల ను కూల్చివేస్తే మళ్ళీ అక్కడ నిర్మాణాలు మొదలు పెట్టారని సమాచారం ఉందని, కావున వాటి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘోరం.. గంటల వ్యవధిలో 600 మందిని నిలువునా కాల్చేశారు

పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో అత్యంత భయానక ఘటన చోటుచేసుకుంది. బర్సాలోగోలో కొన్ని గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని ఉగ్రవాదులు పిట్టల్ని కాల్చేసినట్లు కాల్చి చంపారు. ఆగస్టులో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. అల్ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ రెబల్స్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

# ఫేక్ ల్యాండ్ డాకుమెంట్స్ సృష్టిస్తున్న ముఠా అరెస్ట్






కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 04 : అధికారులను బురిడీ కొట్టిస్తు, ఫేక్ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను అరెస్ట్ చేసిన జీడిమెట్ల పోలీసులు, ఇందులో కుత్బుల్లాపూర్ బి అర్ ఎస్ పార్టీ నాయకురాలు పద్మజ రెడ్డి ప్రధాన నిందితురాలు. గత కొంత కాలంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లు గా చిత్రీకరిస్తూ, వారి పేర్లతో ఉన్న భూములపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న పద్మజ అనే మహిళతో పాటు మరో ఐదుగురు.. ప్రేమ్ కుమార్(37), గగనం నరేంద్ర(25), వట్రం రవి శంకర్(38), మేకల హరీశ్ (36), రేపాక కరుణాకర్(34), నిందితుల ముఠాను అరెస్ట్ చేశారు పోలీసులు.వారి వద్ద నుండి ఆదార్ కార్డు మోడీఫికేశన్ మిషన్, ఫేక్ డాక్యుమెంట్లు స్వాదీన పరుచుకుని రిమాండ్ కు తరలించారు. గతంలో వీరిపై మూడు కేసులు నోమోదు అయ్యాయి రాచకొండ, హైదారాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని అంతే కాకుండా వీరు ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి వీరి వెంట ఎప్పుడు పది మంది గుండాలను వేసుకొని తురిగుతున్నారు అని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా బాల నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు డీసీపీ సురేష్ కుమార్.

## రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

**– న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి**




నిజామాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 04 : హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై మదన్నపేట్ పోలీసుల దాడిని నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు ఆందోళన కొనసాగింది.బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నాయకత్వంలో న్యాయ వాదులు జిల్లాకోర్టు చౌరస్తాకు చేరుకుని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు పోలీసుల చట్టవ్యతిరేకమైన చర్యలను ఏకరువుపెట్టారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ పోయి,న్యాయవాదుల ప్రాణాలకు ఎసరుపెట్టే పోలీసింగ్ తయారు అయిందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లలో న్యాయవాదుల కోర్టుల విధుల బహిష్కరణ కొనసాగిందని వెల్లడించారు. శాంతిభద్ర తలు ,శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కొందరు పోలీసుల మూలంగా అపఖ్యాతి మూటగట్టుకోవాల్సి రావడం దృరదృష్టకరమని తెలిపారు. పోలీసు శాఖ లో రాక్షస మనస్తత్వం ఉన్న, పౌరుల హక్కు లను గుర్తించని వారిని పోలీసు ఉద్యోగాల నుండి శాశ్వ తంగా తొలగించాలని జగన్ డిమాండ్ చేశారు.పోలీసు ఉన్నతాధికారులు మాదన్నపేట్ నేరమయ ఘటనకు భాద్యులైన పోలీసులపై డిజిపి కి ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇంతవరకు స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రవేశించడం తీవ్రంగా పర్యటిస్తున్నట్లు తక్షణమే బాధ్యులైన వారిని ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్న దృశ్య న్యాయవాద వృత్తి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పాల్ సురేష్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్ న్యాయవాదులు అపూర్వ,మానిక్ రాజు,ఆశా నారాయణ,అన్వేష్,సృజన్, విజయ్ సామ్రాట్ మధుసూదన్ గౌడ్ విశ్వాక్ సేన్ మధు చుక్కబొట్లరాజు ప్రకాష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**– ఉత్సవాలు ప్రారంభించిన కల్వకుంట్ల రామారావు**

**– స్వామివారి సేవలో గ్రామ ప్రజలు**



ఇబ్రహీంపట్నం / మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 04 : ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు భాగంగా ప్రతి సంవత్సరం యామాపూర్ గ్రామంలో స్వామి వారిని రోజుకొక వాహనాల పై సూర్యుడు చంద్రుడు గుర్రము ఏనుగు వాహనాలపై వాడవాడల్లో ఊరేగిస్తారు. ఈ సంవత్సరం కల్వకుంట్ల శ్రీదేవి రామారావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి రథాన్ని ప్రారంభించారు. మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సహాయ సహకారాలతో ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు జరపడం. పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఉత్సవాలు 10 రోజుల పాటు జరుపుకుంటారు , బ్రహ్మోత్సవాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ప్రధాన అర్చకులు గోపి, ఆలయ అర్చకులు నవీన్ స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో కళకళలాడాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ నాయకులు, కల్వకుంట్ల రామారావు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు జైడి విజయ్ రెడ్డి, రేండ్ల మహేందర్, మోర్తాటీ అరుణ్,కాస దశరథ్, బందేల దేవరాజం,గోపిడి తిరుపతి , తోపరపు జలంధర్ బత్తుల నరేష్ , బిచ్చాల గంగారం ,నాయకులు, ఏలాల దశరథ్ రెడ్డి, కత్యం తిరుపతి, కత్యం రాజరెడ్డి, గడ్డం శంకర్, ఖానాపూర్ నర్సయ్య, బోర్గం మహేష్,పల్లెమిది నర్సయ్య, గ్రామ వార్డ్ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 04 : బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఈనెల తొమ్మిదవ తేదీన కోరుట్ల నియోజకవర్గం లోని బీసీ సంఘాల జేఏసి ఆధ్వర్యంలో బీసీల కులగణా న చేయాలని స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మెట్పల్లిలో సత్యాగ్రహ దీక్ష చేయనున్నట్లు బీసీ సంఘాల జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి నల్ల వెంకటేశ్వర్లు ఆకుల ప్రవీణ్ తుల రాజేందర్ మాజీ ఎంపీపీలు తోగిట్టి అంజయ్య గురుజల రాజారెడ్డి లు తెలిపారు కోరుట్ల నియోజకవర్గంలోని బీసీ వర్గంలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాలకు చెందిన యువకులు మేధావులు విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తెలిపారు దీనితోపాటు త్వరలో కోరుట్ల పట్టణంలో సదస్సు మరియు జగిత్యాల జిల్లా కేంద్రంలో సెమినార్లు నిర్వహించి పెద్ద ఎత్తున బహిరంగ సభ చేపడుతామని తెలిపారు ఈ పత్రిక సమావేశంలో బిసి యువజన సంఘాల జేఏసీ నేతలు గట్టి నరేందర్ రమేష్ యాదవ్ ఆర్మూర్ రంజిత్ కుమార్ వెంకట నరసయ్య లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## నాటు బాంబులు తయారు చేస్తున్న ఐదుగురు వ్యక్తుల అరెస్ట్


**– కేసు వివరాలు వెల్లడించిన హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీను**

హుస్నాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 04 : నాటు బాంబులను తయారు చేస్తున్న వ్యక్తితోపాటు జంతువులు, వణ్యప్రాణులను వేటాడుతున్న ముఠాను పట్టుకుని ఐదుగురి వ్యక్తులను రిమాండ్ కి తరలించినట్లు హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీను తెలిపారు. హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు సీఐ శ్రీను వెల్లడించారు. గత కొన్ని రోజుల క్రితం మీర్జపూర్ లో గుర్తు తెలియని వ్యక్తులు గుట్ట పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రాల వద్ద జంతువులు, వన్యప్రాణులు కోసం నాటు బాంబులు పెట్టారు. ప్రమాదవ శాత్తు ఆ బాంబు పేలి అదే గ్రామానికి చెందిన ఎమ్.డి.ఖ లిం వ్రేళ్ళకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించా రు.బాధితుడు అన్న తాజుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామన్నారు. మీర్జాపూర్ గ్రామంలోనీ ఓ ఇంటిలో నాటు బాంబులు ఉన్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లడంతో నాటు బాంబులు దొరికాయని తెలిపారు. నాటు బాంబులు తయారు చేస్తున్న పిట్టల స్వామి, బధనపురం తిరుపతి,ఎరుకల తిరుపతి, కందుకూరి భాస్కర్, కమ్మరి భాస్కర్, ఇటిక్యాల సతీష్, శ్రీమంతుల శీనుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. వన్యప్రాణుల ను జంతువులను వేటాడేందుకు నాటు బాంబులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సిఐ కొంద్ర శ్రీను హెచ్చరించారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్, కానిస్టేబుల్స్ నరేష్,రాజు, శేఖర్, తదితరులున్నారు.



## డిక్లరేషన్‌పై అనవసర రాద్ధాంతం!

హిందువుల మనోభావాలతో ఆడుకుంటూ డిక్లరేషన్‌పై మాజీ సీఎం జగన్‌రెడ్డి అనవసర రాద్ధాంతం చేసారు. ఆలయాలకు సంప్రదాయాలు, నిబంధనలు ఉంటాయి. అన్యమతస్తులు ఎవరైనా ఆలయంలోకి వెళ్లాలంటే ఆ నియమాలు పాటించి తీరాల్సిందే. ఈ నియమాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలకు, హిందుమతానికే పరిమితం కాదు. దేశంలో అన్ని ఆలయాలలో నియమాలు పాటించాలి. పూరి జగన్నాథ్ ఆలయం, కేరళ గురువాయూర్ ఆలయం, వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయం, భువనేశ్వర్‌లోని లింగరాజ్ ఆలయం, కేరళ అనంత పద్మనాభస్వామి ఆలయం, తమిళనాడు కామాక్షి అమ్మ ఆలయం, రాజస్థాన్ దిల్వారా ఆలయం... ఇలా ఎన్నో చోట్ల ఆలయాల్లోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. ఆఖరికి పొరుగు దేశం నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయంలోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. వేరే మతస్థులు హిందూ ఆలయాల్లోకి వెళ్లి, తెలిసో తెలియకో తమ మత పద్ధతుల ప్రకారం ప్రార్థన చేస్తే లోపల గొడవలు అయ్యే అవకాశముంటుంది. అందువల్ల ఆ గుడి ప్రార్థనా పద్ధతులు, నియమాల సమాచారం తెలుసుకుని, వాటికి అనుగుణంగా ఉంటానని డిక్లరేషన్ ఇవ్వాలిశ్రీవారిని దర్శించుకునేందుకు ముందుగా డిక్లరేషన్ ఫారంపై సంతకం చేసే సంప్రదాయం బ్రిటిష్ కాలం నుంచే అమల్లో ఉంది. ఇతర మతాలకు చెందిన వ్యక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తే కచ్చితంగా డిక్లరేషన్ ఇవ్వాలని 1990 ఏప్రిల్ 11న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ చట్టం 30/1987ని అనుసరించి జీఓను విడుదల చేసింది. చేతిలో అధికారం ఉందని అన్యమతస్తుడైన జగన్‌రెడ్డి ఆలయంలోకి డిక్లరేషన్ లేకుండానే ప్రవేశించారు. గతంలో పని చేసిన టీటీడీ చైర్మన్ జగన్ సేవలో తరించారు కాబట్టి డిక్లరేషన్‌ను పక్కనబెట్టారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొంటానని, తర్వాత రద్దు చేసుకోవడం ద్వారా జగన్ తన వికృత నైజాన్ని మరోసారి చాటుకొన్నారు. హిందూ ఆచారాలకు, సంప్రదాయాలకు తాను వ్యతిరేకినని బయటపెట్టుకొన్నాడు. దళితులు కూడా హిందువులేనని, వారికి తిరుమల శ్రీవారిని దర్శించుకొనే హక్కు వుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. డిక్లరేషన్‌పై సంతకం చెయ్యడం ఇష్టం లేకనే కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సీఎంగా పనిచేసిన జగన్‌రెడ్డికి టీటీడీ విధించిన నిబంధనలు మతానికో, కులానికో కాదని తెలియదా? తిరుమల శ్రీవారి ఆలయంలో డిక్లరేషన్ మీద సంతకం చేయాల్సి వస్తుందని, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్‌రెడ్డి తిరుమల దర్శనాన్ని రద్దుచేసుకొని, పైగా తనను అడ్డుకొన్నారని సాకులు చెప్పారు.దేశవ్యాప్తంగా ఇతర మతస్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నప్పుడు డిక్లరేషన్ ఇస్తారు. అంతమాత్రాన వారు తమ సొంత మతాన్ని వదులుకున్నట్లు కాదు, తమ ఆచారాలను వదిలేసినట్లూ కాదు. గతంలో అనేక మంది ప్రముఖులు ఎలాంటి భేషజాలకు పోకుండా డిక్లరేషన్‌పై సంతకం చేశాకే దర్శనానికి వెళ్లారు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి తాను వెళ్లకుండా ఆంక్షల పేరిట అడ్డుకుందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేసి, పర్యటనను రద్దు చేసుకొన్న జగన్‌రెడ్డి బెంగళూరు వెళ్లిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు చేయాలంటూ వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన కార్యక్రమం అమలు తీరునూ సమీక్షించ లేదు. సాకులు చెబుతూ దైవదర్శనాన్ని రద్దు చేసుకుని అనవసర రాద్ధాంతం చెయ్యడమేమిటని ప్రజలు విస్తుపోతున్నారు.



# జగిత్యాల గడ్డపై మోగిన రైతు సింహగర్జన

- కాంగ్రెస్ హామీలు.. కహానీలకే పరిమితమా...?
- ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలి
- పండించిన పంట గంగా పాలు.. రైతు బతుకులు రోడ్డు పాలు
- రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగిత్యాల కలెక్టరేట్ ముట్టడి
- స్వచ్ఛందంగా కదిలి వచ్చిన రైతాంగం



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 04 : జగిత్యాల జిల్లా కేంద్రంలో రైతుల ఐక్యవేదిక పిలుపుమేరకు భారీ నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులు కదం తొక్కారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో భారీ నిరసన చేపట్టారు.పాత మార్కెట్ బీటు నుండి రైతులు పాదయాత్రగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయానికి జిల్లా నలుమూలల నుండి 5000 పైగా రైతులు ర్యాలీగా బయలుదేరి తమ నిరసన వ్యక్తం చేశారు,పోలీసులు ముందస్తుగా కలెక్టరేట్ వద్ద బారికేడ్ల ఏర్పాటు చేసి,అదనపు పోలీసు బలగాలను మోహరించారు షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ,ఎకరాకి 15000 రైతు భరోసా,సన్న దొడ్డు వడ్లు అంటూ తేడా లేకుండా క్వింటాల్ కి 500 బోనస్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి గద్దెనెక్కించారని కానీ నేటి పాలకులు రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించి రైతుల్లో గందరగోళం సృష్టించారని, కొందరి రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులను గాలికొదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు, రుణమాఫీ అమలులో లేనిపోని ఆంక్షలు విధిస్తూ రైతులను రోడ్డుపాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతు రుణమాఫీలో రేషన్ కార్డు అంటూ ఆంక్షలు విధించడం దారుణమని, పట్టాదారు పాసుబుక్ ఆధారంగా బ్యాంకులు ఇచ్చిన రుణాలని ఆధారంగా చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ హామీని 100% శాతం పూర్తి చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోకుండా పూర్తిగా గాలికి వదిలేశారని వానాకాలం పంట సీజన్ పూర్తి కావస్తున్న, సీజన్ ముగిసినప్పటికీ కూడా పంట పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను జమ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు,జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు వేముల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎన్నికలకు ముందు రైతులు ఎలాంటి కోరికలు కోరలేదని, రైతుల ఓట్లు దండుకోవడానికి హామీ ఇచ్చి గద్దెనెక్కాక హామీలను నెరవేర్చాల్సి ఉండగా పూర్తిగా నిర్లక్ష్యం వహించి రైతులను రోడ్డుపాలు చేశారని హామీల అమలును వెంటనే భేషరతుగా అమలు చేయాలని లేని పక్షంలో రైతులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చి ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతాంగం 4 గంటల పాటు తమ ఆవేదనని ప్రభుత్వానికి వినిపించేలా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి రైతుల డిమాండ్ల ను కలెక్టర్ దృష్టికి రైతులు తెలుపగా సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నే రాజేందర్, బందెల మల్లన్న, బద్దం మహేందర్ రెడ్డి, గడ్డం రాజరెడ్డి, ఐలేని సాగర్ రావు, ఏలేటి నర్సింహారెడ్డి,ఉదిగిరి ఆదిరెడ్డి, చిలివేరి తిరుపతి, డబ్బా రమేష్, సురకంటి అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు. రైతు ధర్నా కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన రైతులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పన్నాల తిరుపతిరెడ్డి భవిష్యత్తులో కూడా రైతాంగం ఒకే తాటిపై ఉండి రైతు సమస్యలను పరిష్కరించుకోవాలని ఇది రైతు యొక్క విజయం అని కొనియాడారు.ఏప్పటికైనా రైతు రాజ్యం రావాలని ,రైతు రాజ్యం దిశగా అడుగులు వేయాలని ఇంతటి మహత్కార్యంలో పాల్గొన్న రైతులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆ టైమ్‌లోనే షారుఖ్ మూవీని రిజెక్ట్ చేశా



టాలీవుడ్ , కోలీవుడ్ రెండు ఇండస్ట్రీలలో కూడా ఏకకాలంలో స్టార్ హీరోయిన్గా కెరియర్ను కొనసాగించిన వారిలో బ్యూటిఫుల్ నటీమని నయనతార ఒకరు. ఈమెకు తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన క్రేజ్ ఉన్న సినిమాలలో అవకాశాలు దక్కుతున్న సమయం లోనే ఈమె తెలుగు సినిమాలలో నటించడం కంటే కూడా తమిళ సినిమాలలో నటించడానికి అత్యంత ఆసక్తిని చూపించింది.దానితో ఈమె తమిళ్ ఇంట్రెస్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టి అక్కడ అద్భుతమైన స్థాయి ఉన్న హీరోయిన్ స్థాయి కి చేరుకుంది. ఇప్పటికీ కూడా ఈమె తమిళ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్లలో ఒకరిగా కెరియర్ను కొనసాగిస్తుంది. ఈమె కొంత కాలం క్రితం షారుక్ ఖాన్ హీరోగా రూపొందిన జవాన్ సినిమాలో హీరోయిన్గా నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ మూవీబ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో ఈమెకు హిందీ సినీ పరిశ్రమలో కూడా సూపర్ క్రేజ్ లభించింది. ఇకపోతే జవాన్మూవీ కంటే ముందే షారుక్ హీరోగా రూపొందిన ఓ బ్లాక్ బస్టర్ సినిమాలో నయనతార కు హీరోయిన్గా అవకాశం వస్తే దానిని ఈ బ్యూటీ రిజెక్ట్ చేసిందట. మరి ఆ సినిమా ఏది ..? ఎందుకు రిజెక్ట్ చేసింది అనే వివరాలను తెలుసుకుందాం. కొన్ని సంవత్సరాల క్రితం షారుక్ ఖాన్ “ది చెన్నై ఎక్స్ ప్రెస్” అనే సినిమాలో హీరోగా నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే హీరోయిన్గా నటించింది. ఈ మూవీ లో హీరోయిన్ పాత్ర కోసం మొదట ఈ మూవీ బృందం నయనతార ను సంప్రదించిందట. ఇక ఈ సినిమా కథ మొత్తం విన్న నయన తార స్టోరీ సూపర్ గా ఉంది అని అందట.


## జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్



డ్యాన్సర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే రంగారెడ్డి కోర్టు జానీ మాస్టర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. తాజాగా జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నేషనల్ అవార్డు తీసుకునేందుకు కోర్టు ఈ మేరకు బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు జానీ మాస్టర్ బెయిల్‌పై నార్సింగి పోలీసులు రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో కౌంటర్ దాఖలు చేశారని తెలిసిందే. కొరియోగ్రాఫర్‌కి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కేసు విచారణ దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో కోర్టు విచారణను వాయిదా వేసింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగికంగా వేధించినట్లు ఆరోపణల్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## మరో సంచలన సినిమాతో వస్తున్న ‘ది కశ్మీర్ ఫైల్స్’ దర్శకుడు

‘ది కశ్మీర్ ఫైల్స్’ సినిమాతో సంచలన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఈ కశ్మీర్ పండిట్‌ల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందుకోవడమే కాకుండా విమర్శల పాలు కూడా అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన మరో చిత్రం ది వాక్సిన్ వార్. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం చాలా రోజుల తర్వాత మరో సినిమాను ప్రకటించాడు వివేక్. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ‘ది దిల్లీ ఫైల్స్’. ‘ది బెంగాల్ ఛాప్టర్’ అనేది ఉపశీర్షిక. ఈ సినిమాను ‘ది కశ్మీర్ ఫైల్స్’ నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాపై నెటిజన్లు ప్రాపగండా మూవీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలక్షన్ ప్లాన్ అని కామెంట్లు చేస్తున్నాయి.




# సినిమా వాళ్లను టార్గెట్ చేయడం సిగ్గుచేటు

టాలీవుడ్ నటి సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. నాగచైతన్య, సామ్ విడాకులపై కొండా సురేఖ మాట్లాడిన తీరుపట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే సమంతకు పలువురు మద్దతుగా నిలిచారు.ఈ కామెంట్స్‌పై టాలీవుడ్ సెలబ్రిటీలు చిరంజీవి, నాని, వెంకటేశ్, మంచు లక్ష్మి, సుధీర్ బాబు, శ్రీకాంత్ ఓదెలతోపాటు పలువురు స్పందించారు. వారి మాటల్లోనే..

**సినీ పరిశ్రమకు చెప్పాలి : ఖుష్బూ సుందర్**

సినీ పరిశ్రమ ఇలాంటి వేధింపులను సహించదు..చాలు. మీరు ఓ మహిళగా ఉండి.. మరొక మహిళపై ఇలాంటి నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేసినందుకు మొత్తం సినీ పరిశ్రమకు క్షమాపణ చెప్పాలి. భారతదేశంలో ప్రజాస్వామ్యం అనేది వన్ వే ట్రాఫిక్ కాదు.. కానీ మేము మీ స్థాయికి దిగజారలేము.

**మరింత దిగజార్చవద్దు : సుధీర్ బాబు**

మంత్రి కొండా సురేఖ గారూ మీ నీచమైన, స్త్రీ ద్వేషపూరిత వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. సినీ ప్రముఖులను రాజకీయ పావులుగా వాడుకోవడం మీ నిరాశను తెలియజేస్తుంది. మీరు కేవలం మహిళలను మాత్రమే అవమానించడం కాదు.. తెలంగాణకు గర్వకారణమైన మొత్తం పరిశ్రమను అగౌరవపరిచారు. మీ కీర్తి ఇప్పటికే దెబ్బతిన్నది. దానిని మరింత దిగజార్చవద్దు.

**ఆయుధంగా మార్చడం దురదృష్టకరం: వెంకటేశ్**

వ్యక్తిగత పరిస్థితులను రాజకీయ మందుగుండులా వాడుకోవడం నాకు చాలా బాధ కలిగించింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి వ్యక్తిగత విషయాన్ని రాజకీయ లబ్ధి కోసం ఆయుధంగా మార్చడం దురదృష్టకరం. పబ్లిక్‌గా మాట్లాడేటప్పుడు గౌరవాన్ని కాపాడుకోవాల్సిన నైతిక బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. వ్యక్తిగత జీవితాలను రాజకీయ రంగంలోకి లాగడం ఎవరికీ ఉపయోగం ఉండదు. అలా చేసిన వారికి బాధను మాత్రమే మిగులుస్తుంది. ముఖ్యమైన నాయకత్వ స్థానాల్లో ఉన్న వ్యక్తులు సంయమనం పాటిస్తూ.. సానుభూతి చూపించాలని కోరుతున్నా.

**మీకు బాధ్యత ఉంటుందని ఆశించడం మా తెలివితక్కువ పని..: నాని**



రాజకీయ నాయకులు ఎలాంటి అవాకులు చెవాకులు మాట్లాడినా తప్పించుకోవచ్చని అనుకోవడం చూస్తే అసహ్యం వేస్తుంది. మీ మాటలు చాలా బాధ్యతారహితంగా ఉన్నప్పుడు.. మీకు మీ ప్రజల పట్ల ఏదైనా బాధ్యత ఉంటుందని ఆశించడం మా తెలివితక్కువ పని. ఇది కేవలం యాక్టర్లు, సినిమా గురించి కాదు. ఇది ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. గౌరవప్రదమైన హోదాలో ఉన్న వ్యక్తి మీడియా ముందు ఇలా నిరాధారమైన కామెంట్స్ చేయడం సరైంది కాదు. మన సమాజాన్ని చెడుగా ప్రతిబింబించే ఇలాంటి ఆచారాన్ని మనందరం ఖండించాలి.

**సురేఖ గారు మాట్లాడింది మాత్రం కరెక్ట్ కాదు : దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల..**

రంగస్థలం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశా. 365 డేస్ ప్రతిరోజు సమంత మేడంను దగ్గరగా చూసిన ఒక అభిమానిగా చెప్తున్నా. సమంత మేడం తెలుగు సినిమా ఇండస్ట్రీకి దొరికిన వరం. ఒక ఆర్టిస్ట్ గానే కాదు.. ఒక వ్యక్తిగా కూడా తను మా ఇంట్లో అక్కల అనిపించేవారు. నాకు సురేఖ గారి గురించి కానీ, సమంత మేడం గురించి కానీ మాట్లాడే అర్హత లేదు.. కానీ సురేఖ గారు మాట్లాడింది మాత్రం కరెక్ట్ కాదు.

**సినీ సోదరుల సభ్యులను టార్గెట్ చేయడం సిగ్గు చేటు.. : చిరంజీవి**

సినీ పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలు, సినీ సోదరుల సభ్యులను టార్గెట్ చేయడం సిగ్గు చేటు. మా సభ్యులపై ఇలాంటి దుర్మార్గపూరిత మాటల దాడులను చిత్రపరిశ్రమ తరపున అంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తాం. సంబంధం లేని వ్యక్తులను, ప్రత్యేకించి మహిళలను తమ రాజకీయ వ్యవహారాల్లోకి లాగడం, అసహ్యకరమైన కల్పిత ఆరోపణలు చేసేలా.. రాజకీయ నేతలు ఎవరూ ఈ స్థాయికి దిగజారకూడదు.



# కలబంద గుజ్జుతో

చర్మాన్ని సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడానికి, కాంతివంతంగా ఉంచుకోవడానికి కలబంద గుజ్జు చాలా ఉపయోగపడుతుంది. ఇది మంచి కూలింగ్ ఏజెంట్‌గా పని చేస్తుంది. ప్రస్తుతం కాస్మెటిక్ రంగంలో కలబందకు మంచి డిమాండ్ ఉంది. ఫేస్ మాయిశ్చర్‌గా, కేశాల సంరక్షణ కోసం బాగా ఉపయోగపడుతుంది. బట్టతలను నివారిస్తుంది. మొటిమలను తొలగిస్తుంది. చర్మం ముడతలు పడటాన్ని నిరోధిస్తుంది. కంటికింద నలుపును పోగొడుతుంది. ప్రెగ్నెన్సీ అనంతరం వచ్చే ముడతలను తొలగిస్తుంది.



సోరియాసిస్, గజ్జి తదితర చర్మ సంబంధిత వ్యాధులను అరికడుతుంది. అధిక బరువు తగ్గాలనుకునేవారు వ్యాయామంతో పాటు కలబంద రసాన్ని తరచుగా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. కలబంద శరీర అవయవాల చుట్టూ ఉండే కొవ్వును కరిగిస్తుంది. ఈ కలబంద రసం జీర్ణక్రియలు పెంచటానికి చక్కగా పనిచేస్తుంది. కప్పు వేడినీళ్ళల్లో కలబంద రసం, అల్లం ముక్కు వేసుకుని బాగా వేడిచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ సేవిస్తే మంచి ఉపశమనం లభిస్తుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. అధిక బరువును తగ్గించుటలో గ్రీన్ టీ దివ్యౌషధంగా సహాయపడుతుంది. అలానే గ్రీన్ టీలో కలబంద రసం వేసుకుని వేడిచేసి ఉదయాన్నే, రాత్రివేళ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# గుండెపోటు ప్రాథమిక లక్షణాలు ఏమిటో తెలుసుకోండి



ప్రజలు గుండె జబ్బుల ప్రారంభ సంకేతాలను పట్టించుకోరు మరియు ఈ నిర్లక్ష్యం ఫలితంగా ప్రాణాంతకం కావచ్చు . గుండె జబ్బుల మరణాలకు సంబంధించి ప్రతి ఆరు కేసుల్లో, ప్రజలు ప్రాథమిక హెచ్చరికను పట్టించుకోరు. ఈ విషయం బ్రిటన్ లో కొంతకాలం క్రితం జరిగిన ఓ సర్వేలో వెల్లడైంది. 35 ఏళ్ల వయసులో జీవనశైలి సరిగా లేకపోవడం, అసాధారణ ఆహారపు అలవాట్లు కారణంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. బిజీ లైఫ్ మరియు కోవిడ్-19 మహమ్మారి కారణంగా, ప్రజలు తమ శరీరాన్ని మరియు మనస్సును ఆరోగ్యంగా మరియు ప్రశాంతంగా ఉంచడానికి సమయం లేదు. ఈ కారణంగా అనేక రకాల వ్యాధులు ప్రజల్లో కనిపిస్తున్నాయి. లాక్ డౌన్ అయిన తర్వాత కనీసం అరగంట వ్యాయామం చేసి బయట నడవాలి అని డాక్టర్లు చెబుతున్నారు. ఉప్పు, చక్కెర కు దూరంగా ఉండాలి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

గుండెపోటు లక్షణాలు: 1. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, గుండె మధ్యలో బిగుతు. 2. శరీరంలోని ఇతర భాగాలలో నొప్పి - ఛాతీ నుండి చేతుల వరకు నొప్పి (సాధారణంగా ఎడమ చేయి పై ప్రభావం చూపుతుంది, కానీ రెండు చేతులలో నొప్పి రావచ్చు). 3. నొప్పి దవడ, మెడ, వెన్ను, పొత్తికడుపు. 4. కలవరపడటమా లేదా మగతగా అనిపించడం. చెమట. 6. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. 7. వికారం, వాంతులవంటి భావన. 8. అశాంతి భావన. 9. దగ్గు, బిగ్గరగా శ్వాసించడం. 10. గుండెపోటు తరచుగా తీవ్రమైన ఛాతీ నొప్పిని కలిగిఉన్నప్పటికీ, కొంతమంది కేవలం తేలికపాటి నొప్పి మాత్రమే కలిగి ఉంటారు. కొన్ని సందర్భాల్లో, ఛాతీ నొప్పి ఉండదు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు మధుమేహం ఉన్న రోగుల్లో.

# రాగి చెట్టు బెరడు వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో మీకు తెలుసా!



పీపాల్ ఆకుల మాదిరిగా, పీపాల్ బెరడు కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉంది. పీపాల్ బెరడు మన శరీరానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. ర్వేద ప్రకారం, పీపాల్ చెట్టు మరియు దాని ఆకులు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పీపాల్ ఆకులు చర్మానికి సంబంధించిన అనేక ప్రయోజనాలను కలిగి ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఒక వైపు పీపాల్ వాడకం రంగును పెంచుతుంది, గాయాలు, వాపు, నొప్పి నుండి ఉపశమనం ఇస్తుంది, రక్తాన్ని శుభ్రపరుస్తుంది, దాని బెరడు కూడా శరీరానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. మూత్ర-యోని రుగ్మతలలో పీపాల్ బెరడు ప్రయోజనకరంగా ఉంటుంది. పీపాల్ బెరడు యొక్క ఇతర ప్రయోజనాల గురించి మీకు తెలియజేద్దాం. పీపాల్ బెరడు శరీరంలోని ఏ రకమైన దిమ్మలను నయం చేస్తుంది. దిమ్మలు మరియు మొటిమలకు పై తొక్క బెరడు వేయడం ద్వారా, అవి చాలా త్వరగా పొడిగా మరియు నయం కావడం ప్రారంభిస్తాయి. దిమ్మలు వచ్చినప్పుడల్లా దాన్ని వాడండి. దీని బెరడు పిల్లల మృదువైన చర్మంపై కూడా వర్తించవచ్చు. తరచుగా ప్రజలు నోటిలో బొబ్బలు వస్తాయి, దీనివల్ల వారు చాలా నొప్పిని ఎదుర్కోవలసి ఉంటుంది మరియు ఆహారం తినడంలో కూడా ఇబ్బంది పడతారు. దీన్ని వదిలించుకోవడానికి, పీపాల్ బెరడును నీటిలో ఉడకబెట్టి చల్లబరుస్తుంది. నీటిని హరించండి. ఇది రోజుకు కనీసం 3 సార్లు కడిగి నోటి పూతల నుండి ఉపశమనం ఇస్తుంది. మీకు చాలా దగ్గు ఉంటే లేదా దగ్గు చాలాకాలంగా నయం కాకపోతే, పై తొక్క చెట్టు బెరడు వాడండి. పీపాల్ చెట్టు బెరడును నీటిలో ఉడకబెట్టండి. ఈ వేడి నీటితో రోజుకు కనీసం 3 -4 సార్లు గార్లింగ్ చేయడం వల్ల దగ్గు సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. పీపాల్ బెరడును ఎండలో బాగా ఆరబెట్టి పొడి చేసుకోవాలి. ఈ పొడిని గాయం లేదా గాయంలో పూయడం ద్వారా, గాయం చాలా త్వరగా నయమవుతుంది మరియు దానిలో ఎలాంటి ఇన్ఫెక్షన్ ఉండదు. పీపాల్ బెరడు చర్మం నుండి ముడుతలను తొలగించడానికి మరియు మచ్చలేని చర్మం పొందడానికి ఉపయోగిస్తారు. పీపాల్ బెరడును గ్రైండ్ చేసి ముఖం మీద పూయండి, ఇది చర్మాన్ని మెరుగుపరుస్తుంది.
మీరు నిరంతరం ఎక్కిళ్ళు కలిగి ఉంటే, ఎక్కిళ్ళు వదిలించుకోవడానికి వేప బెరడు ఉపయోగించబడుతుంది. పై తొక్కను కాల్చి దాని బూడిదను నీటిలో కరిగించండి. ఈ బూడిద స్థిరపడినప్పుడు, ఈ నీరు త్రాగటం చాలా త్వరగా ఎక్కిళ్ళలో ఉపశమనం కలిగిస్తుంది. చిరిగిన చీలమండల సమస్య నుండి ఉపశమనం పొందడానికి పీపాల్ బెరడును రుబ్బు మరియు దాని పాలను పగుళ్లు ఉన్న చీలమండలపై క్రమం తప్పకుండా పూయండి. ప్రతి రాత్రి దీన్ని పాదాలకు పూయండి మరియు ఉదయం నీటితో కడగాలి. ఇది చాలా త్వరగా చిరిగిన చీలమండల నుండి ఉపశమనం అందిస్తుంది. రింగ్‌వార్మ్, దురద మరియు దురద వంటి చర్మ రుగ్మతలను తొలగించడానికి పీపాల్ బెరడును ఉపయోగిస్తారు. ఇందుకోసం పీపాల్ బెరడును రుబ్బుకుని సోకిన ప్రాంతానికి పూయండి లేదా తాగడం ద్వారా కషాయాలను తయారు చేసి చర్మ రుగ్మతలను వదిలించుకోండి.

# మీ ఆరోగ్యాన్ని పెంపొందించే టాప్ ఎనిమిది ఆరోగ్యకరమైన ఆహారాలు



పెరుగు: పెరుగు లో అనేక పోషకాలు ఉంటాయి. అన్నం చివరలో పెరుగు లేకపోతే అన్నం తిన్నట్టుగా ఉండదు. ఏదో వెలతిగా ఉంటుంది. పెరుగు ఇష్టం లేనివారు మజ్జిగ లా చేసుకొని తాగవచ్చు లేదా ఒక గ్లాసు లస్సీ లేదా మరియు రైతా లా కూడా చేసుకొని తీసుకోవచ్చు. కూరలను మరింత రుచికరంగా చేయడానికి గ్రేవీ లలో పెరుగు ను ఎక్కువగా ఉపయోగిస్తారు.

కొబ్బరి నీరు: ఆర్థిక కొబ్బరి వైద్య ప్రయోజనాలతో నిండి ఉంది మరియు అద్భుతమైన శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంది. ఇది సూటిగా ఉండే చక్కెరలు, ఎలక్ట్రోలైట్లు మరియు ప్రాథమిక ఖనిజాలతో బరువును కలిగి ఉంటుంది, ఇవి శరీరాన్ని చాలా హైడ్రేట్ గా ఉంచడానికి సహాయపడతాయి. అయినప్పటికీ, కొబ్బరి నీటిలో ప్రాణాంతక వృద్ధి పోరు ఉందని మరియు పరిపక్వ లక్షణాలకు వ్యతిరేకంగా ఉందని ప్రతిపాదించడానికి రుజువు ఉంది.

వాటర్‌మెలోన్: చల్లగా ఉంచడంలో మీకు సహాయపడే మరో సహజ ఉత్పత్తి. రహదారి అమ్మకందారుల వైపు విక్రయించిన కత్తిరించిన పుచ్చకాయ కోతలను కొనుగోలు చేయమని మేము మిమ్మల్ని ప్రతిపాదించడం లేదు. నిజమే, ప్రేగుల కాలుష్యం యొక్క వదులుగా ఉండే ప్రమాదాన్ని మీరు ఓడించాల్సిన అవసరం ఉన్న అవకాశాన్ని వారు ఎప్పటికీ మ్రింగివేయకూడదు. ఇంటికి ఒక పుచ్చకాయను తీసుకురండి, చల్లబరుస్తుంది మరియు ఈ మనోహరమైన సహజ ఉత్పత్తిలో ఉన్న సెల్ ఉపబలాల ద్వారా లాభం పొందటానికి దాని పుష్పగుచ్ఛాలను కలిగి ఉండండి.
దోసకాయ: ఈ క్రంచీ కూరగాయకు చాలా ఎక్కువ ఖర్చవుతుంది, ఫైబర్ కుప్పలు ఉన్నాయి, ఇవి అడ్డంకిని అదుపులో ఉంచడానికి సహాయపడతాయి. ఇది మీ నిబ్బెల్స్ ప్రతి ఒక్కటి క్రంచీర్‌గా చేస్తుంది మరియు ప్రశాంతంగా మరియు విశ్రాంతిగా ఉండటానికి మీకు సహాయపడుతుంది. మింట్: పుదీనా అనేది సూటిగా, సమర్థవంతంగా ప్రాప్యత చేయగల, నమ్రత మసాలా, ఇది పుదీనా రైటా చేయడానికి మీరు మీ పెరుగుకు జోడించ వచ్చు లేదా దానిని పలకలలో ఉపయోగించ కుండా చట్నీలుగా కలిగి ఉంటుంది. దాని గురించి గొప్పదనం ఏమిటంటే, మీ వినియోగం కోసం మీరు దీన్ని ఇంట్లో కొద్దిగా కుండలో అభివృద్ధి చేయవచ్చు. అంతర్గత ఉష్ణ స్థాయిని తగ్గించడాన్ని ఇది నిరోధించనప్పటికీ, రుచికరమైన మరియు పునరుద్ధరించే రుచి కారణంగా మేము దీన్ని ప్రేమిస్తాము.
ఆకుపచ్చ కూరగాయలు: ఆకుపచ్చ కూరగాయలు ఏడాది పొడవునా ఉండటానికి గొప్ప ఆలోచన అయినప్పటికీ, వసంత ఋతువు చివరిలో వాటిలో అధిక నీటి శాతం ఉన్నందున వాటిని లోడ్ చేయడం గొప్ప ఆలోచన. వాటిలో అధికంగా పోవడం మానేయండి.
ఆనియన్స్: ఉల్లిపాయలు ఆశ్చర్యపరిచే శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటాయి. మీరు మీ కూరలు, గుచ్చులు, రైటాస్, మిశ్రమ ఆకుకూరల ప్లేట్లు మరియు పచ్చడిలో చేర్చవచ్చు. ఎర్ర ఉల్లిపాయలు, ప్రత్యేకంగా, క్వెర్సెటిన్లో చాలా గొప్పవి, ఇది అలెర్జీ కారక లక్షణం. ఉల్లిపాయలను లోడ్ చేయడం వల్ల సూర్యరశ్మికి వ్యతిరేకంగా మీకు భరోసా లభిస్తుంది. సున్నం నీరు: సూటిగా ఉండే సున్నం నీరు ఉత్తేజపరిచేది కాదు, దీనికి అదనంగా మీకు వైద్య ప్రయోజనాలు ఉన్నాయి. మీరు దానిని తీపిగా, ఉప్పుతో లేదా ముదురు ఉప్పు మరియు జీలకర్ర పొడి యొక్క పెనుగులాటను కలిగి ఉండవచ్చు. అది చల్లగా ఉండి, వెచ్చదనాన్ని కొట్టండి. మీరు ఉప్పు పానీయంతో కలిగి ఉన్న సందర్భంలో స్మాష్డ్ అల్లం మరియు పచ్చిమిర్చి యొక్క రెండు భాగాలతో సహా, ఇది చెమటలు పట్టడం ద్వారా శరీర వేడిని బయటకు తెస్తుంది

# జుట్టు తెల్లబడకుండా...



వయసు పెరిగే కొద్దీ వెంట్రుకలు తెల్లబడటం ప్రారంభమవుతుంది. కానీ ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే జుట్టు రంగు మారటం వలన చాలా మంది రంగు వేయటం ప్రారంభిస్తున్నారు. కానీ ఈ ఆహార పదార్థాలను మీ ప్రణాళికలో కలుపుకొంటే రంగు వేసుకోవలసిన అవసరమే ఉండదు. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా జుట్టు తెల్లబడటాన్ని నివారించవచ్చు.

పచ్చని ఆకుకూరలు : పచ్చని ఆకుకూరలు తలపై చర్మం పునరుద్దపరిచే విటమిన్ 'బి' లను కలిగి ఉంటాయి. సాధారణంగా ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, వెంట్రుక అన్ని భాగాలకు రక్తం పంపిణి చేయటానికి తలపై చర్మానికి విటమిన్ 'బి-6', విటమిన్ 'బి-12' లు అవసరం. మన జుట్టు నల్లగా ఉండటానికి లేదా సహజ రంగులో ఉండటానికి విటమిన్ 'బి-2' పై ఆధారపడి ఉంటుంది.

సాల్మన్ చేప : దీనిని జుట్టు తెల్లబడకుండా ఆపే ఆహార పదార్థాలలో ఇది ఒకటి. వెంట్రుకల ఆరోగ్యానికి కావలసిన హార్మోన్‌లను స్రవించుటకు సాల్మన్ చేపలో ఉండే సెలీనియం ఎంతో ఉపయోగపడుతుంది. వారంలో రెండు లేదా మూడు సార్లు సాల్మన్ చేపను తింటే మంచి ఫలితం ఉంటుంది. గుడ్లు : జుట్టు తెల్లబడకుండా ఉండటానికి విటమిన్ 'బి-12' సహకరిస్తుంది. ఇది గుడ్డులో లభిస్తుంది. నిజానికి ఫ్రీరాడికల్‌లు మన వెంట్రుకలను తెల్ల రంగులోకి మార్చుతాయి. కావున రోజు తినే ఆహార పదార్థాలలో ఒక గుడ్డును తినటం వలన జుట్టు తెల్లబడటాన్ని కొంత వరకు నివారించవచ్చు.

# మీరు గ్రీన్ టీ తాగుతున్నారా..?



గ్రీన్ టీ మన ఆరోగ్యానికి ఎంతో మంచిది అని చాలా మంది దాన్ని అలవాటు గా చేసుకుంటున్నారు అయితే ఇలా దీని వల్ల ఎన్నో ప్రమాధాలు కూడ ఉన్నాయి అని మీకు తెలుసా? అయితే దీని వల్ల మంచి ఎంత ఉందో చెడు కూడా అంతే ఉంది అని వైద్య నిపుణులు హెచ్చరిస్తు ఉన్నారు ఇక అలాగె వివిధ అనారోగ్య సమస్యల తో కూడ దీని వల్ల బాధ పడే వారు ఈ గ్రీన్ టీ కి దూరం గా ఉండ టమే ఎంతో ఉత్తమం అని తెలుపుతు ఉన్నారు ఇక అలాగె ఆరోగ్యంగా ఉండే వారు కూడా గ్రీన్ టీని మోతాదు మించి తాగ కూడదు అలా చేయుటం వల్ల ఎన్నో ప్రమాధాలు ఉన్నాయి .అయితె ఇక ఇప్పుడూ ఈ గ్రీన్ టీ ని ఎవ్వరు తాగ కూడదో ఇప్పుడూ చూడండీ . ముందు గా చెప్పాలి అంటే ఈ మధు మేహం ( డయాబెటీస్ ) తో బాధ పడుతు ఉన్న వారు అయితె ఈ గ్రీన్ టీ ని ఎక్కువ గా తీసు కోవడం అస్సలు మంచిది కాదు అని వైద్యులు చెబుతు ఉన్నారు అయితె ఇది రక్తం లో ని చక్కెర స్థాయిల పై ఎంతో ప్రభావం చూపుతుంది ఇక అలాగె దీని వల్ల దురదలు , ఆందోళన , గుండె ల్లో మంట ఇలాంటి సమస్యలు వస్తాయి . ఇక అలాగె నిద్ర లేమి సమస్య తో బాధ పడుతు ఉన్నవారు కూడ ఈ గ్రీన్ టీ ని అస్సల తాగొద్దు అయితె దీన్ని తాగితే ఇన్సోమ్నియా కు చికిత్స పొందుతు ఉన్న వారు కూడా గ్రీన్ టీకి చాల దూరంగా ఉండాలి. దీని వల్ల డీ హైడ్రేషన్ కూడా ఎక్కువ అవుతుంది . ఇక అలాగె గర్భం తో ఉన్న వారు లేదా సంతానం కోసం ప్లాన్ చేసు కునే వారు ఈ గ్రీన్ టీ ని అతి గా తాగొద్దు అయితె దీని వల్ల ఇందు లో ని కెఫీన్ ఉద్దీపన రక్తం లో కి చాలా సులభం గా చేరుకుని అది ల శిశువు ల్లో జీవక్రియ సమస్యలు ఏర్పడే లాగ చేస్తాయి . ఇక అలాగె ఐరన్ సమస్య తో బాధ పడే వారు కూడ ఈ గ్రీన్ టీ కి చాల దూరం గా ఉండాలి ఇక అలాగె హెర్బల్ టీ లు ఆహారం లో ని ఐరన్ ను గ్రహించే శక్తి ని ఇది ఎంతో క్షీణించే లా ఇవి చేస్తాయ్ ఇక అలాగె దీని వల్ల శరీరాని కి కావల్సిన అంత ఐరన్ అందదు ఇలా ఎన్నో సమస్యలు వస్తాయి . మరొ ముఖ్య విశ్యం వచ్చేసి రక్త పోటు సమస్య తో బాధ పడుతు ఉన్న వ్యక్తులు కూడ ఈ గ్రీన్ టీ కి ఎంతో దూరం గా ఉండాలి అయితె వైద్యుల సూచనల మెరకు ఇది తీసు కోవటం ఎంతో మంచిది

# పిండి పదార్థాలు గురించి కొన్ని విషయాలు

కొన్ని హెచ్చరిక సంకేతాలు మీరు మరింత పిండి పదార్థాలు తినడానికి అవసరం పిండి పదార్థ విమర్శలు మరియు తరచుగా ఉంటాయి-ఆ పిండి పదార్థాలు గురించి చాలా పురాణాలు ఎక్కడ . తక్కువ కార్బ్ తక్కువగా తింటున్నప్పటికీ, నిస్సందేహంగా ప్రసిద్ధి చెందిన కెటో ఆహారం పోలిస్తే, ఆకారం పొందడానికి మీకు సహాయం చేయడానికి నిరూపించబడింది, ఇది పిండి పదార్థాలు తినడం వలన మీరు కొవ్వును తయారు చేస్తారని అర్థం చేసుకోలేదు. లేదా మరోవైపు వారు సన్నగా పొందకుండా ఉంటారు. మీరు ముద్రణను కొట్టారో లేదో తనిఖీ చేయడానికి మీరు తినే చక్కెర ప్రతి గ్రామను తనిఖీ చేయవచ్చు, లేదా మీరు నిజంగా మీ ప్రవేశం అవసరం అని ఈ సూచనలకు ప్రత్యేక మనస్సును చెల్లించాలి. ? క్రెడిట్: మూడవ పార్టీ ఇమేజ్ రిఫరెన్స్ మీరు మైగ్రేన్లు పొందుతున్నప్పుడు మైగ్రెయిన్స్ను పొందుతున్నప్పుడు, సాధారణంగా సాధారణమైన కార్బ్ బరువు తగ్గింపు పథకం మీద ఏర్పాటు చేసిన నేపథ్యంలో మీరు నిలకడగా ఉంటారు. ఆపిల్, బేరి, మరియు క్యారట్లు వంటి కొన్ని కార్బ్-రిచ్ ఉత్పత్తులను ఫ్యూజ్ చేయండి. తలపై-బీటింగ్ హింసను నియంత్రణలో ఉంచే పౌండ్లని ఉంచడానికి. తక్కువ కార్బ్ డైట్లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో మీరు స్పష్టంగా భయంకరమైన శ్వాసను కలిగి ఉంటారు, శరీరం తేజము కోసం కొవ్వును ఉంచడానికి వెళుతుంది. ఇది మీ ద్వారా ప్రసారం చేయడాన్ని ప్రారంభించవచ్చు (ప్రారంభం నుండి, ఏ సందర్భంలోనైనా), ఇది మీ శ్వాస కరిగిపోతుంది. మీ తినే నియమావళికి మరిన్ని పిండి పదార్థాలను జోడించేటప్పుడు సహాయపడుతుంది, కాబట్టి మీ పానీయాల నీటిని కొలవవచ్చు. నిపుణులు ఈ సూటిగా స్టంట్ ఒక శీఘ్ర పరిష్కారము. ? క్రెడిట్: మీరు పాస్తా, రొట్టె, మరియు ఇతర ధాన్యాలు న తిరిగి కట్ చేసినప్పుడు మూడవ పార్టీ చిత్రం రిఫరెన్స్ మీరు తరచుగా ఫైబర్ తొలగించడం చేస్తున్నప్పుడు మీరు తరచుగా ఫైబర్ తొలగించడం చేస్తున్నారు, ఇది మీరు ఆకు ఆహారాలు వంటి వివిధ పోషకాల నుండి సప్లిమెంట్ పొందలేము ఆఫ్ అవకాశం ఒక సమస్య కావచ్చు. ఇది విస్తారిత పాన్ మరియు క్లాగింగ్లతో సహా జీర్ణశయాంతర ఇబ్బందులను ప్రాంప్ట్ చేయగలదు.

మీరు సాధారణంగా అత్యంత ధ్వని పిండి పదార్థాలు తరచుగా నింపి ఫైబర్ లో సంపన్నమైనవి, కాబట్టి మీరు ఇతర నింపి పదార్థాలతో ఆ కోసం తయారు చేయని అవకాశం మీద, మీరు మీ బొడ్డు నిరంతరం ఉరుము అని కనుగొనవచ్చు. మీరు టెస్టి మరియు స్పర్శరహితమైనవి తక్కువ కార్బ్ ఆరోగ్య ఆహారపు గింజ వంటి "హంగ్రీ" యొక్క ప్రాముఖ్యతనివ్వవు. బహుమతులు మరియు మాకిన్తోష్ మరియు చెద్దార్ వంటి నిరుత్సాహపరుస్తుంది, అలాగే కొన్ని సౌకర్యవంతమైన పోషకాలు, వారు ఇక వారికి వెళ్లగలగటం, బాగా, సౌకర్యం, వాటిని అనారోగ్యంతో మరియు చెడు-స్వభావం అనుభూతి చెందుతుంది. పిండి పదార్థాలు అప్రియమైనవి మరియు తరచుగా తప్పుగా ఉంటాయి-పూర్తిగా బోగస్ ఉన్న పిండి పదార్థాలు గురించి చాలా పురాణములు ఎందుకు ఉన్నాయి. తక్కువ కార్బ్ ఆహారాలు, పెరుగుతున్న ప్రముఖ కెటో ఆహారం వంటివి, మీరు బరువు కోల్పోవడంలో సహాయపడటానికి నిరూపించబడ్డాయి, ఆ పిండి పదార్థాలు తినడం వలన మీరు కొవ్వు చేస్తారని అర్థం. లేదా బరువు కోల్పోకుండా వారు మిమ్మల్ని నిరోధిస్తారు. కానీ వాస్తవానికి, అన్ని పిండి పదార్థాలు సమానంగా సృష్టించబడవు. శుద్ధి చక్కెరలు మరియు ఫ్లోర్ల నుండి వచ్చిన వారు రక్తం-చక్కెర స్థాయిలను మరియు దుకాణము బరువు నష్టం స్పైక్ చేయవచ్చు. అయినప్పటికీ, మంచి ఆరోగ్యం మరియు ఒక ఫ్లాట్ బొడ్డు కోసం సంక్లిష్టమైన పిండి పదార్థాలు అవసరం. మీరు తగినంత పిండి పదార్థాలు (225 గ్రాముల రోజు) తినడం లేదు, మీరు సాదా భయంకరమైన అనుభూతి మరియు అవును, అది కూడాకోసం నిజం. కేటో డైట్లో ప్రజలు అనుభవించే అత్యంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో ఒకటి ఫైబర్ లేకపోవడం. సరైన ఫైబర్ తీసుకోవడం లేకుండా, మీరు ఒక గట్ అసమతుల్యతకు, ఒక గట్ అసమతుల్యత నుండి, సమస్యల మొత్తం హోస్ట్ను అనుభవించవచ్చు. మరియు ఏమి అంచనా? పిండి పదార్థాలు ఫైబర్ తినే ఏకైక సహజ మార్గం. మీరు మార్కును కొట్టినట్లయితే, లేదా మీ తీసుకోవడం అవసరం అని ఈ టెల్టేల్ సంకేతాల కోసం చూసుకోవటానికి మీరు తినే కార్బోహైడ్రేట్ను లెక్కించవచ్చు. (అవును, కూడా మీరు కోసం వెళ్తాడు కూడా.) మరియు మీరు ఉన్నప్పుడు, బరువు నష్టం కోసం తినడానికి ఈ 24 ఉత్తమ ఆరోగ్యకరమైన పిండి పదార్థాలు చేయడానికి నిర్ధారించుకోండి.

# సెన్సెక్స్ భారీ పతనం

## ముడిచమురు ధరలకు రెక్కలు




లెబనాన్‌లో ఇజ్రాయిల్ భూతల దాడులు, ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు భారత దేశ స్టాక్ మార్కెట్లలో తీవ్ర కల్లోలం రేపాయి. గ్లోబల్ చమురు మార్కెట్‌పైన, అలాగే ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపాయి. యుద్ధ భయంతో 5,579.35 కోట్ల విలువైన విదేశీ సంస్థాగత పెట్టుబడులు వెనక్కి పోవడంతో దలాల్ స్ట్రీట్ ధమాల్‌మంది. బిఎస్ఇ సెన్సెక్స్ 1800 పాయింట్లు పతనమైంది. ఒక్క రోజులోనే 11 లక్షల కోట్ల రూపాయల మదుపర్ల సంపద ఆవిరైంది. భారత స్టాక్ మార్కెట్లు గురువారం ఉదయం నుంచి పతనోన్ముఖంగానే సాగాయి. దీనికి తోడు ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌పై సెబీ తీసుకున్న నిర్ణయాలు కూడా స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడవ అతి పెద్ద పతనం ఇది. ఏ దశలోనూ ఈ పతనం ఆగలేదు. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ దాదాపు 1800 పాయింట్లు మేర పతనమయింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 82,449 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మూడు శాతం మేర పెరిగి బ్యారెల్ 75 డాలర్లకు చేరుకుంది. జెఎస్‌డబ్ల్యు స్టీల్ షేర్లు గ్రీన్‌లో ట్రేడింగ్ కాగా, మిగిలిన షేర్లన్నీ నెత్తురోడాయి. బాగా నష్టపోయినవాటిలో లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్ అండ్ పి, టాటా మోటార్స్, రిలయెన్స్, మారుతి సుజుకీ కంపెనీలు ఉన్నాయి. చైనా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు సెలవు ప్రకటించడంతో శుక్రవారం అక్కడి స్టాక్ మార్కెట్లు అన్నీ మూతపడ్డాయి. లండన్, పారిస్, ఫ్రాంక్‌ఫర్ట్ స్టాక్ ఎక్స్ఛేంజిలు ఉదయం డీల్స్ గ్రీన్‌లో ట్రేడ్ అయినా, మధ్యాహ్నం డీల్స్ రెడ్‌లో ట్రేడింగ్ అయ్యాయి. వాల్ స్ట్రీట్ షేర్లు కూడా పతనమయ్యాయి. వడ్డీ రేట్లపై అమెరికన్ ఫెడరల్ రిజర్వు తీసుకోనున్న నిర్ణయంపై ఊహాగానాలు, పశ్చిమాసియా నుంచి చమురు సరఫరాకు అవరోధాలు ఇవన్నీ యూరప్, అమెరికాలో స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజిలో 83,002 పాయింట్లతో నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ (క్రితం ముగింపు 84,266) రోజంతా క్షీణిస్తూనే ఉంది. ఏ దశలోనూ మదుపరులకు ఊరట లభించలేదు. 1,769 పాయింట్లు లేదా 2 శాతం పతనమై చివరకు 82,497 వద్ద ముగిసింది. ఒక దశలో ఇది 82,434 కనిష్టాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ 547 పాయింట్లు లేదా 2.12 శాతం క్షీణించి 25,250 వద్ద ముగిసింది. దీంతో బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.474 లక్షల కోట్ల నుంచి రూ.465 లక్షల కోట్లకు పడిపోయింది.



## ఎలాన్ మస్క్‌కు భారీ నష్టం..
## కొంపముంచిన 'ఎక్స్'

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలోన్ మస్క్ రెండేళ్ల క్రితం మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. ఆయన దాని పేరును ఎక్స్ గా మార్చారు. అయితే ఈ డీల్ తో మస్క్‌కి చాలా ఖర్చవుతోంది. అక్టోబర్ 2022లో మస్క్ దానిని కొనుగోలు చేసినప్పుడు.. దాని షేర్ల విలువ $19.66 మిలియన్లుగా అంచనా వేయబడింది. అయితే ఇప్పుడు వాటి ధర దాదాపు 80 శాతం తగ్గి 4.2 మిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ఫిడిలిటీ ప్రకారం.. ఎక్స్ షేర్ల విలువలో భారీ క్షీణత ఉంది. కొనుగోలు చేసిన తర్వాత.. మస్క్ దానిని పబ్లిక్ నుంచి ప్రైవేట్ కంపెనీకి మార్చారు. జులైతో పోలిస్తే ఆగస్టులో దీని విలువ 24 శాతం క్షీణించింది. ఫిడిలిటీ ప్రకారం.. ఎక్స్ యొక్క మొత్తం విలువ ఇప్పుడు $9.4 బిలియన్లు. కంపెనీ ప్రైవేట్ కాబట్టి.. దాని ఆర్థిక ఖాతాలు ప్రతి త్రైమాసికంలో ప్రదర్శించబడవు. కానీ కంపెనీ ఆదాయం మాత్రం తగ్గుముఖం పట్టిందని విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో మస్క్ ట్విటర్ ని కొనుగోలు చేసినప్పుడు అవసరమైన దానికంటే ఎక్కువ చెల్లించారని చెప్పారు. మస్క్ దానిని కొనుగోలు చేసినప్పుడు.. దాని వాస్తవ విలువ సుమారు $30 బిలియన్లు. ఎక్స్‌తో అనుబంధించబడిన వినియోగదారులు ఉన్నప్పటికీ.. కొనుగోలు అనంతరం వారు ఆశించిన విధంగా ప్రకటనలను పొందడం లేదు. మస్క్ కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత, చాలా మంది ప్రకటనదారులు తీవ్ర కంటెంట్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలి గ్లోబల్ సర్వే ప్రకారం.. 26 శాతం మంది ప్రకటనదారులు వచ్చే ఏడాది ప్రకటనలపై ఖర్చు తగ్గించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు వారు ఎక్స్ కంటే గూగుల్‌ని ఇష్టపడుతున్నారు.

## దిగ్గజ టెక్ కంపెనీ
## గూగుల్‌తో అదానీ గ్రూప్ డీల్..







అదానీ గ్రూప్‌కు సంబంధించి భారీ ఒప్పందం జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. దిగ్గజ టెక్ కంపెనీ గూగుల్‌తో అదానీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం క్లీన్ ఎనర్జీకి సంబంధించినదిగా చెబుతున్నారు. ఈ ఒప్పందం ద్వారా.. అదానీ గ్రూప్ గుజరాత్‌లోని ఖవ్రాలో ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన కర్మాగారంలో ఉన్న కొత్త సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్ట్ నుండి స్వచ్ఛమైన శక్తిని సరఫరా చేస్తుంది.

ఈ కొత్త ప్రాజెక్ట్ 2025 మూడవ త్రైమాసికం నాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాలని భావిస్తున్నారు. 'గూగుల్ ఫర్ ఇండియా' ఈవెంట్‌లో గూగుల్ ఈ విషయాన్ని ప్రకటించందింది. కాగా.. అదానీ గ్రూప్ ఈ అంశంపై ఒక ప్రకటనలో వివరణాత్మక విషయాలు వెల్లడించింది. "ఈ భాగస్వామ్యం ద్వారా, గుజరాత్‌లోని ఖవ్రాలో ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన కర్మాగారంలో ఉన్న కొత్త సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్ట్ నుండి అదానీ స్వచ్ఛమైన శక్తిని సరఫరా చేస్తుంది" అని అదానీ గ్రూప్ ప్రకటన తెలిపింది. ఈ కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించి వాణిజ్య కార్యకలాపాలు 2025 మూడవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని భావిస్తున్నాం.'

' ఈ వినూత్న ఒప్పందం భారతదేశంలో క్లీన్ ఎనర్జీతో 'క్లౌడ్' సేవలు, కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం ద్వారా.. గూగుల్ 24/7 కార్బన్-రహిత శక్తి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇది భారతదేశంలో గూగుల్ యొక్క నిరంతర వృద్ధికి కూడా దోహదపడుతుంది.



## నేడు కడపలో లలితా జ్యువెల్లరి
## బ్రహ్మాండమైన ప్రారంభం..

40 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి.. ఇప్పుడు తన 56వ షోరూంను కడపలో ప్రారంభిస్తోంది. తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉంది. తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదా చేయొచ్చు!.. అంతేకాదు ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్లోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందింది లలితా జ్యువెల్లరి.. ఇప్పుడు కడప మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సర్వం సిద్ధమైంది. అక్టోబరు 5వ తేదీన ఇక్కడ కొత్త షోరూం ప్రారంభం కానుంది. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూంలను ఆరంభిస్తుండటం మరింత విశేషం. "వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, అనకాపల్లి, గాజువాక, విజయనగరం, అనంతపురం, ఒంగోలు, కర్నూలు, నరసారావుపేట, అమలాపురం, నిజామాబాద్, హైదరాబాద్‌లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్‌సుఖ్ నగర్, చందానగర్, సుచిత్రాసర్కిల్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణను చూసి.. దక్షిణభారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతం చేయాలనుకుంటున్నాం. కడప, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొన్నారు. అందువల్లే మేం ఇక్కడ కొత్త షోరూంను ప్రారంభించాలని నిర్ణయించుకున్నాం' అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఎం.కిరణ్ కుమార్.

## ఆ బ్యాంకుకు షాక్ ఇచ్చిన ఆర్‌బీఐ..




భారతదేశంలో చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు అనేది నమ్మకమైన పెట్టుబడి సాధనంగా ఉన్నాయి. ముఖ్యంగా రిటైరైన వ్యక్తులు తమకు ఒకేసారి చేతికి వచ్చే రిటైర్‌మెంట్ సొమ్మును ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేస్తూ ఉంటారు. బ్యాంకులు కూడా ఇలాంటి వారికి ప్రత్యేక ఆఫర్లను అందిస్తూ పెట్టుబడిదారులను ఆకర్షి?స్తాయి. అయితే వడ్డీ చెల్లింపు విషయంలో అధికారులు చూపించిన అత్యుత్సాహం వల్ల ఆర్‌బీఐ ఓ బ్యాంకుకు ఇరవై వేల ఫైన్ విధించింది. ముంబైలోని బంధన్ బ్యాంక్ వాషి శాఖలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ బంధన బ్యాంకునకు విధించిన ఫైన్ గురించి వివరాలను తెలుసుకుందాం. ముంబైలోని కోపర్ ఖైరానే నివాసి రామ గుప్తా (64), ఆమె భర్త దీపక్ గుప్తా అనే దంపతులకు వాషిలో ఉన్న బంధన్ బ్యాంక్‌లో ఖాతాలు ఉన్నాయి. వారు ఈ ఏడాది జనవరి 15న బంధన్ బ్యాంక్ వాషి బ్రాంచ్‌లో ఎఫ్‌డీ ఖాతాను తెరిచారు. అయితే బ్యాంకు అధికారులు మాత్రం ఎఫ్‌డీ రసీదును జనవరి 16న రశీదును అందించారు. రసీదు జనరేట్ అయ్యిన తేదీ నుంచే వడ్డీ చెల్లించడంతో తమకు రూ.186 నష్టం వచ్చింది. ఈ మేరకు జరిగిన అన్యాయంపై వారి కుమారుడు అనుజ్ కుమార్ గుప్తా సాయంతో ఆర్‌బీఐకు ఫిర్యాదు చేశారు. తప్పును సరిదిద్దమని చాలా బ్యాంకుకు నివేదించినా సరైన స్పందన రాకపోవడంతో ఆర్‌బీఐను ఆశ్రయించామని అనుజ్ కుమార్ గుప్తా చెబుతున్నారు. చాలా రోజుల నుంచి అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో జనవరి 24న అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయితే అంతర్గత నిబంధనల ప్రకారం రోజు వారీ లావాదేవీలు ముగియడానికి తమకు రాత్రి 11.10 గంటల సమయం ఉందని, రాత్రి 11.12 గంటలకు ఎఫ్‌డీ ప్రక్రియ ప్రారంభించినందున, ఈ జంట వడ్డీకి అర్హులు కాదని బ్యాంక్ పేర్కొంది. దీంతో బాధితులు ఆర్‌బీఐ బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ కార్యాలయాన్ని సంప్రదించడంతో ఆర్‌బీఐ బ్యాంకుకు రూ.20 వేల జరిమానా విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది.




## బీఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్..

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కస్టమర్లను ఆకర్షించేందుకు సరికొత్త ప్లాన్‌లను తీసుకొస్తోంది.

ఈ క్రమంలో మరో ప్లాన్‌ను పరిచయం చేసింది. ఈనెలలో బీఎస్ఎన్ఎల్ కంపెనీని స్థాపించి 24 సంవత్సరాలు పూర్తయి.. 25వ ఏడాదిలో అడుగుపెట్టనుంది. ఈ సందర్భంగా తన కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. ఉచితంగా 24 జీబీ డేటాను ఇవ్వనున్నట్లు బీఎస్ఎన్ఎల్ ఎక్స్‌లో తెలిపింది. బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఈ ఆఫర్ పొందాలంటే రూ.500 కంటే ఎక్కువ వోచర్‌తో రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. 500 కంటే ఎక్కువ ప్లాన్ రీఛార్జి చేసుకున్న వారికి ఉచితంగా 24జీబీ డేటా లభిస్తుంది. ఈ ఆఫర్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 24లోపు రీఛార్జి చేసుకున్నవాళ్లు మాత్రమే ఈ ప్రయోజనాలు పొందుతారు. 2000 సెప్టెంబర్ 15న బీఎస్ఎన్ఎల్ కంపెనీని స్థాపించారు. ప్రైవేట్ టెలికాం కంపెనీలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. అన్ని రీఛార్జ్ ప్లాన్‌లపై 20 నుంచి 30 శాతం పెంచాయి. దాంతో చాలా మంది యూజర్లు బీఎస్ఎన్ఎల్‌కు షిఫ్ట్ అయ్యారు. దీన్ని అవకాశంగా చేసుకొని.. బీఎస్ఎన్ఎల్ ఇటీవలి కాలంలో సరికొత్త ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది.

## స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు షాకింగ్..

వన్‌ప్లస్, ఒప్పో బ్రాండ్‌ల స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలను జర్మనీ నిషేధించింది. ఈ నిషేధానికి కారణం పేటెంట్ దొంగతనం కేసు. వైర్‌లెస్ టెక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కంపెనీ ఇంటర్‌డిజిటల్ ప్రకారం, ఒప్పో, వన్‌ప్లస్ అనుమతి లేకుండా 5జీ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. వన్ ప్లస్‌పై ఇలాంటి ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి కాదు. సుమారు 2 సంవత్సరాల క్రితం వన్‌ప్లస్ ఇదే కేసులో నోకియా పేటెంట్‌ను హక్కులను దొంగిలించిందని ఆరోపించారు. ఇది వన్‌ప్లస్, దాని సోదర సంస్థ ఒప్పో అమ్మకాలపై ప్రభావం చూపింది. స్మార్ట్‌వాచ్‌లతో సహా మిగిలిన ఉత్పత్తులు మునుపటిలా విక్రయించబడతాయి. వన్‌ప్లస్ బ్రాండ్ ఇయర్‌బడ్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, టాబ్లెట్‌లు మునుపటిలాగే అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఈ విషయమై వన్‌ప్లస్ ఒక ప్రకటన విడుదల చేసింది. త్వరలో అంశంపై పరిష్కారం వస్తుందని అభిప్రాయపడింది. తద్వారా జర్మనీలో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు మళ్లీ ప్రారంభించవచ్చని భావిస్తోంది. వన్‌ప్లస్ అధిక విలువ కలిగిన మేధో సంపత్తి హక్కుల నిబంధనలను వన్‌ప్లస్ అనుసరిస్తుందని తెలిపింది. ఇది పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన పేటెంట్ల నియమాలను కూడా అనుసరిస్తుంది.